# వాస్తవం

మంగళవారం 02.06.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి (కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# బీజేపీతో ఒప్పందంతోనే పవన్ సభ

- తెలంగాణ రాష్ట్రంలో విద్వేషాలు పెంచుతున్నారు
- క్షమాపణ చెప్పాకే తెలంగాణలో నవనిర్మాణ సభ నిర్వహించాలి
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజం

**హుస్నాబాద్‌టౌన్, జూన్ 1:** తెలంగాణ అస్తిత్వం, అత్మగౌరవాన్ని దెబ్బతీసేందుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ బీజేపీతో లోపా యికారి ఒప్పందం చేసుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆరోపించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలం గాణలో విద్వేషాలు రెచ్చగొట్టేలా పవన్‌కల్యాణ్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడితే 11రోజులు భోజనం చేయలేదని చెబుతూనే తెలంగాణపై మొసలి కన్నీరు కారుస్తున్నారని పవన్‌పై విరుచుకుపడ్డారు. బీజేపీ నుంచి రెమ్యునరే షన్‌తీసుకోకుండా ఇక్కడకు రాలేదని కొండ గట్టు అంజన్న స్వామిపై ప్రమాణం చేసి చెప్పే ధైర్యం ఉందా అని నిలదీశారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌర వాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన పవన్‌కల్యాణ్ తెలంగాణ అవిర్భావ దిన సభరోజున నవనిర్మాణ సభను ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. డబ్బులు ఇస్తే ఎలాంటి నటననైనా చేసే పవన్‌కల్యాణ్ తెలంగాణపై నోరుపారేసుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే నవనిర్మాణ సభను నిర్వహించాలని డిమాండ్ చేశారు.బీజేపీకి తెలంగాణను తాకట్టుపె ట్టేందుకే నవనిర్మాణ సభను ఇక్కడ నిర్వహిస్తు న్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ ద్వేషి పవన్‌కల్యాణ్ విద్వేష రాజకీయాలు చేస్తే సహించేదిలేదని, బీజేపీ పప్పులు ఇక్కడ ఉడక వనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. దేశం



లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుంటే మాట్లాడకుండా తెలంగాణపై విషం కక్కుతు న్నాడని విమర్శించారు. తక్షణమే తెలంగాణ ప్రజలకు పవన్‌కల్యాణ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్‌చేశారు.

## నేను సీఎంను కాను.. ప్రజా సేవకుడిని

**తమిళనాడు సీఎం విజయ్**



**చెన్నై, జూన్ 01:** తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించి, ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన తమిళగ వెట్రి కజగం అధినేత, దళపతి విజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తానేమీ ఒక రాష్ట్రా నికి ముఖ్యమంత్రిని కానని, కేవలం ప్రజా సేవకుడిని మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు తనను ఒక ముఖ్యమంత్రిలా కాకుండా సొంత సోదరుడిలా గుండెల్లో పెట్టు కుని ఆదరించారని భావోద్వే గానికి లోనయ్యారు. తమ ప్రభుత్వం ప్రజల కు ఎల్లప్పుడూ మంచి మాత్రమే చేస్తుం దని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఈ సంద ర్భంగా భరోసా ఇచ్చారు.ఇదే సమ యంలో తన ప్రభుత్వంపై వస్తున్న రాజకీయ విమర్శలపై సీఎం విజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాధా రణంగా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి కనీసం ఆరు నెలల సమయం ఇచ్చి, ఆ తర్వాత విమర్శలు చేస్తామని చెప్పిన విపక్షాలు.. కనీసం ఆరు రోజులు కూడా ఓపిక పట్టలేకపోయాయని మండిపడ్డారు. పదవిలోకి వచ్చిన ఆరో రోజు నుంచే తమపై బురదజల్లడం ప్రారంభించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కో లేక చివరకు తన డ్రెస్సింగ్ స్టైల్‌ను కూడా విమర్శిస్తున్నారని, తాను బ్లాక్ అండ్ వైట్ దుస్తుల్లో ఉంటే తప్పేంటని విపక్షాలను నిలదీశారు. తనను ఎంజీ ఆర్ లాంటి మహోన్నత నాయకుడితో పోల్చవద్దని విజయ్ విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులోనూ తమిళనాడు రాజకీ యాల్లో తమిళగ వెట్రి కజగం , ద్రావి డ మున్నేట్ర కజగం మధ్యే అసలైన పోటీ ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు పూర్తి మెజారిటీ అందించి.. స్థిరమైన, బలమైన ప్రభుత్వాన్ని అందిం చాలని సీఎం విజయ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ప్రాణహితపై చర్చిద్దాం.. లేదంటే ఉప్పెనే

- అవమానాన్ని తెలంగాణ సహించదు
- రైతులు, తండాలు, గూడేలు ఉప్పెనై కదుల్తాయ్
- అది మహారాష్ట్రకే సమస్యగా మారుతుంది
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దూతగా వ్యవహరించాలి
- లేదంటే ఆయనను తెలంగాణలో తిరగనివ్వరు
- పోలవరం కోసం ఏపీకి మా 7 మండలాలు,
- లక్షలాది మంది ప్రజలను మోదీ అప్పగించారు
- తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం
- మహారాష్ట్ర నుంచి 2 వేల ఎకరాలు అప్పగించలేరా?
- రాష్ట్రంలో కొత్తగా 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు
- గూడేల్లో గుడిసెలు లేకుండా అందరికీ ఇళ్లు
- కాగజ్‌నగర్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి




వివరాలు 9లో


ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించతలపెట్టిన బ్యారేజీపై చర్చించుకుందామంటూ లేఖ రాస్తే మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ స్పందించడం లేదని, ఆయన సమయం ఇవ్వకపోతే సమస్య మరింత తీవ్రమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లా రైతాంగం ఉప్పెనగా మారుతుందని, అది మహారాష్ట్రకే సమస్యగా తయారవుతుందని హెచ్చరించారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దూతగా వ్యవహరించాలని, మహారాష్ట్ర సీఎం వద్దకు తనను తీసుకెళ్లాలని లేకపోతే కిషన్‌రెడ్డిని తెలంగాణలో ప్రజలు తిరగనివ్వరని చెప్పారు.

# ఢిల్లీలోనే తేల్చుకుంటా

**పశ్చిమబెంగాల్‌లో 'పోలీస్ రాజ్యం' మమతా బెనర్జీ**

**కోల్‌కతా:** టీఎంసీ సీనియర్ నేతలపై జరిగిన దాడులపై నిరసన తెలిపేందుకు తమ పార్టీకి పోలీసులు అనుమతి నిరాకరించినట్లు ఆ పార్టీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో 'పోలీస్ రాజ్యం' నడుస్తోందని అన్నారు. మంగళవారంనాడు తాము చేపట్టనున్న నిరసన దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరిస్తే ఢిల్లీ వెళ్లి ఒంటరిగానే తాను నిరసన తెలుపుతానని చెప్పారు.పార్టీ కార్యకర్తలు, మద్దతు దారులతో సోమవారంనాడు వర్చువల్ సమావేశంలో మమతా బెనర్జీ మాట్లాడారు. 'కోల్‌కతాలోని రాణి రష్మోని రోడ్డులో మంగళవారంనాడు నిరసన చేపట్టేందుకు పోలీసుల అనుమతి కోరాం. అందుకు పోలీసులు నిరాకరించారు. రాజకీయ దురుద్దేశంతోనే అనుమతి నిరాకరించారు. అయినప్పటికీ ఆందోళన ఆపేది లేదు. అవసరమైతే ఢిల్లీలో నిరసనకు కూర్చుంటాను. రాణి రష్మోని రోడ్డు అంతా క్లియర్‌గా ఉంది. కేవలం 100 మందితో నిరసన చేపట్టాలనుకున్నాం. పోలీసులకు లెటర్ కూడా ఇచ్చాం. అక్కడ అనుమతించకుంటే మరో వేదిక సూచించాలి. అంతేకానీ అనుమతి నిరాకరిస్తామంటే ఢిల్లీలోనే ఒంటరిగా నిరసన సాగిస్తా' అని అన్నారు.దాడులతో టీఎంసీ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, కల్యాణ్ బెనర్జీని చంపేందుకే ప్రయ త్నించారని, రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని, ఒక పద్ధతి ప్రకారం టీఎంసీ రాజకీయ కార్యకలా పాలను అడ్డుకుంటోందని బీజేపీపై మమత విమర్శ లు గుప్పించారు. రాష్ట్రంలో చట్టబద్ధ పాలన లేకుం డా పోయిందన్నారు. పార్టీ కార్యకర్తలను సమావే శాలు ఏర్పాటు చేసుకునేందుకు కానీ, ఇళ్ల నుంచి బయటకు రావడానికి కానీ అనుమతించడం లేదని



ఆరోపించారు. 'వాళ్లు 2,500 పార్టీ కార్యాల యాల ను ధ్వంసం చేశారు. ఈద్గాలు సీజ్ చేశారు. మిషనరీ సంస్థలను మూయించారు. పార్టీ సమా వేశాల్లో పాల్గొంటే తప్పుడు ఆయుధాల కేసు, నార్కో టిక్ కేసులు పెడతామని బెదిరిస్తున్నారు' అని మమత ఆరోపణలు చేశారు. డబ్బుతో కొంతమంది ఎంపీలనో, ఎమ్మెల్యేలనో ప్రలోభపెట్టగలరేమో కానీ అంతకంటే ఏమీ చేయలేరని, టీఎంసీ మరింత బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణలో జనసేన సభకు అనుమతి నిరాకరణ



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ నిర్వహించాలనుకున్న 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ'కు పోలీసులు అనుమతి నిరాకరించారు. జనసేన అధ్య క్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేడు జూన్ 2న హైదరాబాద్‌లో ఈ సభను నిర్వహిం చాలని నిర్ణయించారు. అయితే శాంతి భద్రతల పరిస్థితులు, ఇటీవల చోటుచే సుకున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని సభ నిర్వహణకు పోలీసులు అనుమతి ఇవ్వలేదని సమాచారం. దీంతో సభ నిర్వహణపై ఉత్కంఠ నెలకొనగా, అనుమతి కోసం జనసేన పార్టీ న్యాయ స్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో నర్సింగ్ విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నాం

## మంత్రి దామోదర్ రాజనర్సింహ



వాస్తవం : అందోల్

నర్సింగ్ విద్యలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నర్సింగ్ ఎడ్యుకేషన్ బలోపేతం చేయడానికి నర్సింగ్ విద్యకు అధిక ప్రాధాన్యతఇస్తున్నామని అందో లు శాసనసభ్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.అం దోల్ లో నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ హాస్టల్ భవనాలను సో మవారం ఆయన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో కలిసి క్షేత్రస్థా యిలో పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కాలేజీ హాస్టల్ భవనాలను త్వరలోనే ప్రారంభించేందుకు సలహాలు చేస్తున్నామని అందుకే భవనాలను శరవేగంగా పూ ర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో నర్సింగ్ విద్యకు ఎంతో ప్రాధాన్యం ఉందని అందుకే ఇక్కడ కళాశాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఆందో లును ఎడ్యుకేష న్ హబ్ గా తీర్చిదిద్దామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో నర్సి ంగ్ విద్యలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఈ నర్సింగ్ ఎడ్యుకేషన్ బ లోపేతం చేయాలని చూస్తున్నామని పేర్కొన్నా రు. ఇప్పటికే ఇక్కడ ఫార్మసీ కాలేజ్ ఏర్పాటుకు సన్నాహాలు సాగుతున్నాయన్నారు. ఇదే పూర్తయితే ఇక అందోల్ఎడ్యుకేష న్ హబ్ గా అయింది అనడంలో సందేహం లేదన్నారు. అ నంతరం అక్కడ విద్యనభ్యసిస్తున్న నర్సింగ్ కళాశాల విద్యా ర్థులతో ముఖాముఖి మాట్లాడారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పక్కనే నిర్మిస్తున్న 1 50 ప డకల హాస్పిటల్ భవనాలను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీకచైన్ సంగారెడ్డి అదనపు క లెక్టర్ పాండు, అందోల్ తహసిల్దార్ మధుకర్ రెడ్డి, అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు కృష్ణారెడ్డి, చిట్టి బాబులు, ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు నా ని,పట్లోళ్ల శీను,దుర్గేష్,సై లేని,అరుణ్ కుమార్,హరికృష్ణ గౌడ్, పిట్ల లక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన రైతులు

# మద్దతు తెలిపిన బీజేపీ నాయకులు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో వడ్ల కొ నుగోలు ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండటంతో రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. రైతులకు మద్దతుగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామంలో సుమారు 150 వడ్ల కుప్పలు ఇంకా కొనుగోలుకు మిగిలి ఉం డటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకు లు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా వడ్ల కొనుగోలు ప్రక్రియ మందగించిందని, సంచుల కొరత వల్ల రైతులే స్వయం గా వెళ్లి సంచులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కురిసిన వర్షాలకు పెద్ద మొత్తంలో వడ్లు తడిసిపోయినప్పటికీ అధికారులు స్పందించలేదని రైతులు ఆరో పించారు. వెంటనే వడ్ల కొనుగోలు ప్రారంభించి నాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి చేయాలని, లేకపోతే వందలాది మంది రై తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బీజేపీ నా యకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.విషయం తెలుసుకున్న ఎ ల్లారెడ్డిపేట మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ) తిమ్మాపూర్ గ్రామా నికి చేరుకుని వడ్ల కుప్పలను పరిశీలించారు. అనంతరం రైతు లు, నాయకులతో సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు. కొ నుగోలు ప్రక్రియలో ఉన్న ఇబ్బందులను పరిష్కరించి, యుద్ధ ప్రా తిపదికన వడ్ల కొనుగోళ్లు చేపట్టి వారం రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.అధికారుల హామీతో రైతులు, బీజేపీ నాయకులు తమ నిరసనను విరమించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రరెడ్డి, మారావేణి రంజిత్ కుమార్, ఎల్లారెడ్డిపేట మాజీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కనిమేని ప్రకాష్, దండు నవీన్, నాలపల్లి సతీష్ కుమార్, కిట్టు నాయక్, తండా సర్పంచ్ సురేష్ నాయక్, గుగులోత్ జవహర్, అజ్మీర రమేష్, అజ్మీర గణేష్ తదితరులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కర స్నానం

## ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ



వాస్తవం : చెన్నూర్ ఆర్ సి

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న మంత్రి వివేక్ వెంక టస్వామి, ఎంపీ వంశీకృష్ణ కి ఆలయ అధికారులు పూర్ణకుం భంతో పాటు భాజా భజంత్రీల నడుమ ఘన స్వాగతం పలి కారు. ఆలయ ఈఓ, వేద పండితులు ఆశీర్వచనాలు అందిం చి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, "కాళేశ్వరం తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక. సరస్వతి అ ంత్య పుష్కరాలు భక్తులకు పవిత్రమైన అవకాశం. రాష్ట్ర ప్రభు త్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పా ట్లు చేసింది" అని తెలిపారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, "కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరు కుంటున్నాం. ఈ పుష్కరాలు రాష్ట్ర ఆధ్యాత్మిక వైభవాన్ని మ రింత పెంచుతున్నాయి. భక్తులకు అవసరమైన సౌకర్యాల క ల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు.పుష్కరా ల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు.

# డాక్టర్ కళ్యాణికి బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు సన్మానం





వాస్తవం : చర్ల

చర్ల మండలానికి చెందిన డాక్టర్ కళ్యాణి ఎంబిబిఎస్ పూ ర్తి చేసుకున్న సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు లు రేగ కాంతారావు ఆమెను, ఆమె తండ్రి దుర్గారావుని మణుగూరు పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. డాక్టర్ కళ్యాణి వైద్య విద్యకు రేగ విష్ణు ఫౌండేషన్ ద్వారా రే గ కాంతారావు ఆర్థిక సహాయం అందించారు.తన చదువు కు అండగా నిలిచినందుకు డాక్టర్ కళ్యాణి, తండ్రి దుర్గారా వు రేగ కాంతారావుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపా రు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు చేతు ల మీదుగా డాక్టర్ కళ్యాణి, దుర్గారావుకి చిరుసత్కారం జరి గింది.ఈ సందర్భంగా రేగ కాంతారావు మాట్లాడుతూ కేసీ ఆర్ హయాంలో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పా టు చేసి సామాన్యులకు వైద్య విద్యను అందుబాటులోకి తె చ్చారని గుర్తుచేశారు. ఏజెన్సీ ప్రాంతం నుంచి కష్టపడి చద వి డాక్టర్ స్థాయికి ఎదిగిన కళ్యాణిని అభినందించారు. ఆ మెకు సహాయం చేయడం సంతృప్తినిచ్చిందన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలి

## చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు



వాస్తవం : చర్ల

ఖరీఫ్ సీజన్ ప్రారం భం కానున్న నేప థ్యంలో నకిలీ విత్తనా లు విక్రయించి రైతులను మోసం చేసే వారిపై ఉక్కు పా దం మోపాలని చర్ల మార్కె ట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాస రావు హెచ్చరించారు. శని వారం ఆయన మీడి యాతో మాట్లాడుతూ, "రైతు నష్టపోతే రాష్ట్రం నష్టపోయినట్లేనని . నకిలీ, నిషేధిత విత్తనాలు అమ్మే వ్యా పారులపై కఠిన చర్యలు తప్పవని అధిక ధరలకు విక్రయి స్తే షాపు లైసెన్స్ రద్దు చేసి కేసులు నమోదు చేస్తాం" అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇర్ప శ్రీనివాసరావు మాట్లాడుతూ కొన్ని సూ చనలు చేశారు.రైతులు విత్తనాలు కొనేటప్పుడు తప్పని సరిగా రసీదు తీసుకోవాలి. విత్తన ప్యాకెట్లు, బిల్లులు భద్రప రుచుకోవాలి. నకిలీ విత్తనాలపై వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలి.ప్రభుత్వం నిర్దేశించిన ధర లకే విత్తనాలు విక్రయించాలి. నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖకు అందించాలి. అన్ని కంపెనీల విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.నకిలీ విత్తనాలు వి క్రయించే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరిం చారు. మండలంలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్ర యించే వారి సమాచారమివ్వాలని, డయ ల్ 100కు కాల్ చేయాలని కోరారు."జిల్లాలో సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయి.కాబట్టి రైతులు ఆందోళన చెంద వద్దని . నకిలీ విత్తనాల దందాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలతో తనిఖీలు ముమ్మరం చేస్తాం" అని ఇర్పా శ్రీని వాసరావు తెలిపారు.

వాస్తవం



# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి.. సంరక్షించాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత





వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా సోమవారం నుండి ఈనెల 12 వరకు పర్యావరణ ఉత్సవాలలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లాఎస్పీ మహేష్ బి గితే, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, జిల్లా అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత, విద్యార్థులు మామిడి మొక్కలు నాటి.. నీటిని పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.....పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. పర్యావరణ ఉత్సవాల కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అందరిని భాగస్వామ్యం చేయాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో డీఆర్ డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దిన్, ఉద్యానవన శాఖ అధికారి శరత్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజారం, కొత్తపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మంత్రి ఎంపీ



వాస్తవం : చెన్నూర్ ఆర్ సి

మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని రాజారం, కొత్తపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా నిర్మించిన ఇళ్లను రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్త ఇంట్లోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఇంటి యజమానులను అభినందిస్తూ కొత్త గృహాల్లో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నాం. అని తెలిపారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, "సొంతింటి కల నెరవేరినప్పుడు కుటుంబాల్లో కనిపించే ఆనందమే మాకు సంతోషాన్ని ఇస్తుంది. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఐకెపి వివోఏల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథం కార్యాలయం ప్రక్కన మండేఎండలో 18వ రోజుగా వివోఏ లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సోమవారం బిఆర్ ఎస్ పార్టీ మండల శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం వివోఏ లకు ప్రకటించిన హామీలను నేటికీ అమలు చేయలేదని, వివోఏ లకు నెల వేతనం రూ. 18 వేలు అందిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబనలో కీలక పాత్ర పోషిస్తున్న వివోఏ ల సమస్యలను పరిష్కరించాలని, పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తిప్పని శ్రీనివాస్, దుమ్మ అంజయ్య, మరాటి మల్లిక్, జలగం కిషన్ రావు, ఈర్లపల్లి రాజు, భైరగోని రమేష్, పోతరాజు నగేష్, కాపిల్ల శంకర్, మార్త గంగాధర్, నలుమాసు రవీందర్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్, అశోక్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి,తదితరులు,పార్టీ కార్యకర్తలు,ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## కాచాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన సర్పంచ్ ఊకంటి మాధవి



వాస్తవం : శంకరపట్నం

ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతికలని కాచాపూర్ సర్పంచ్ ఊకంటి మాధవి మధుకర్ అన్నారు. శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు దాసరి రజిత రవీందర్, శనిగరపు అనిత శ్రీనివాస్ ల ఇందిరమ్మ ఇళ్లను సర్పంచ్ మాధవి మధుకర్ ప్రారంభించారు.ఈకార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,పంచాయతీ కార్యదర్శిసంపత్,ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి,వార్డు సభ్యులు కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోటపల్లి మండల్ రాంపూర్ సర్పంచ్ మాజీ పిల్లి సమ్మయ్య ముందస్తు అరెస్ట్



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్ట్ చెయ్యడం జరిగింది.ఇలాంటి అక్రమ కేసులకు అక్రమ అరెస్టులకు భయపడే వాళ్ళం ప్రతిపక్ష పార్టీలను నాయకులను అరెస్టు చేసి ప్రశ్నించే గొంతుకలను నొక్కాలని చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి ఎన్ని కేసులు పెడతావా పెట్టుకో భయపడమని తెలియజేస్తున్నాము ప్రజల పక్షన కొట్లాడుతూనే ఉంటాము ప్రజల్లోనే ఉంటాము ప్రజల కోసం ఏమైనా చేస్తాం పిల్లి సమ్మయ్య.

## సుందరశాల గ్రామపంచాయతీ పరిధిలో తాగు నీటికి బోర్ ఏర్పాటు



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

నర్సక్కపేట గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద పాగేపల్లి గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద భక్తులు, గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బోర్‌వెల్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి గుండా మంజుల రామ్‌గోపాల్ రెడ్డి , ఉపసర్పంచ్ కస్తూరి వినోద్ కుమార్, గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ బోర్‌వెల్‌ల మంజూరుకు సహకరించిన గౌరవ మంత్రి వివేక్ వెంకటస్వామి కి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. గ్రామ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తూ, గ్రామాభివృద్ధికి నిరంతరం అండగా నిలుస్తున్న వారి సేవలు అభినందనీయం. మంత్రి వివేక్ వెంకటస్వామి కి, ఎంపీ వంశీకృష్ణ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు సుందరశాల ప్రజలు.

## వేధింపులను భరించలేక మహిళ ఆత్మహత్య




వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన టేకుమట్ల అంజవ్వ తన భర్త ఆకయ్య వేధింపులను భరించలేక ఆత్మహత్యకు పాల్పడింది.అంజవ్వ ఆదివారం భర్త ఆకయ్య మధ్య ద్విచక్ర వాహనం కావాలనే విషయంలో గొడవ జరిగింది.మనస్తాపం చెందిన అంజవ్వ ఎలుకలు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది.సమీప బంధువుల సహాయంతో వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా చికిత్స పొందుతు పరిస్థితి విషమించి మృతి చెందింది. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. మృతురాలి కి ముగ్గురు చిన్నారులు ఉన్నారు.

# తెలంగాణ ఏర్పడితే అన్నం తినను అన్న వెధవకు ఇక్కడేం పని

## విద్వేషాలు రెచ్చగొట్టి వైషమ్యాలు సృష్టించేలా చేస్తే ఊరుకోం

## బీజేపీ బినామీ పవన్, తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

## మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ పై నిప్పులు చెరిగిన మంత్రి పొన్నం

వాస్తవం : హుస్నాబాద్

తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం తినడం మానేసిన అని బహిరంగంగా చెప్పిన వెధవకు తెలంగాణలో ఏం పని అని పవన్ కళ్యాణ్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. సోమవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడి, తెలంగాణ వాతావరణ కలుషితం చేయాలని బీజేపీ తో లోపాయకారి ఒప్పందం చేసుకొని పవన్ నటన ప్రదర్శిస్తున్నాడని మండిపడ్డారు. తెలంగాణ మీద విషం కక్కి తెలంగాణ ప్రజల చూపు పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని చెప్పిన పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వార్నింగ్ ఇచ్చారు. ఒకవైపు తెలంగాణలో జూన్ 2న ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకుంటుంటే మరొకవైపు నవనిర్మాణ సభ పేరిట తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం దెబ్బతీసేలా మాట్లాడి బీజేపీ ఎజెండా మోయడానికి ప్రయత్నిస్తున్నాడని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే మాకు అభ్యంతరం లేదు. కానీ ఇక్కడ నవ నిర్మాణ సభ పెడితే తీవ్రంగా ఆక్షేపిస్తామన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ను ప్రతి తెలంగాణ బిడ్డ గొప్ప పండగల జరుపుకుంటారని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ వేడుకల్లో పాల్గొనాలి అనుకుంటే ఎవరైనా పాల్గొనవచ్చు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా చేయలేనిది ఇక్కడికి వచ్చి నవనిర్మాణ సభ పెడితే ఎవరు వినడానికి సిద్ధంగా లేరన్నారు. తెలంగాణలో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడి తెలంగాణ వాతావరణాన్ని కలుషితం చేయాలని బీజేపీ తో లోపాయకారి ఒప్పందం చేసుకొని పవన్ కళ్యాణ్ ఈ నటన ప్రారంభించాడని ఎద్దేవా చేశారు. బీజేపీ రెమ్యూనరేషన్ ఇస్తే ఇక్కడికి రాలేదని కొండగట్టు అంజన్న మీద ప్రమాణం చేసి పవన్ కళ్యాణ్ చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణకు అన్ని రాష్ట్రాలతో సత్సంబంధాలు ఉన్నాయి. అస్సాం కంటే ఆంధ్రప్రదేశ్ తోనే సత్సంబంధాలు ఉండాలని కోరుకుంటాం. తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు పోరాట యోధులను గుర్తించాలని ప్రభుత్వం కమిటీ వేసి ముందుకు పోతుంది. ప్రభుత్వం కూడా గుర్తించి గౌరవించాలని కార్యక్రమం చేస్తున్నది. ఇలాంటి సమయంలో తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన పవన్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు ఇక్కడ ఎందుకు సభ పెడుతున్నారని ప్రశ్నించారు? గుజరాత్,



కేరళ, ఉత్తర ప్రదేశ్, తమిళనాడు లో ఎందుకు నవ నిర్మాణ సభ పెట్టడం లేదన్నారు. పవన్ కళ్యాణ్ పైసలు ఇస్తే ఏ నటన చేయమంటే ఆ నటన చేస్తాడు. సినిమా నటులు ఏమైనా మాట్లాడవచ్చు, కానీ తెలంగాణపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం. మా తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని గాయపరిచేలా మాట్లాడిన వ్యక్తిని సహించం అన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం. తెలంగాణ ప్రజా ప్రభుత్వం నడుస్తుంది. ఇక్కడ ఎవరైనా సభలు సమావేశాలు పెట్టుకోవచ్చు . కానీ హైదరాబాద్లో పవన్ కళ్యాణ్ నవనిర్మాణ సభ పేరిట సభ పెట్టడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. బీజేపీ కి తెలంగాణను తాకట్టు పెట్టడమే మీరు స్థాపించే నవనిర్మాణమా? అని వ్యంగంగా అన్నారు. మీకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆశీర్వదించి అధికారం ఇచ్చారు. అక్కడ చూపించండి మీ నవ నిర్మాణము. కన్న తల్లికి గాజులు కొనలేనివాడు పినతల్లికి వడ్డానం చేస్తాడని సామెత ఉంది. అట్లా ఉంది పవన్ కళ్యాణ్ తీరు. మీ బాస్ మోడీని మెప్పించడానికి తెలంగాణ లో సభ పెడుతున్నారా? తెలంగాణలో సభ ఏర్పాటు చేయాలి. నాలుగు రెచ్చగొట్టే మాటలు మాట్లాడాలి. ఇక్కడ జనాలు తన్నుకు చావాలి. ఇదేనా మీ పవనిజం అని ప్రశ్నించారు? అణువణువునా తెలంగాణ వ్యతిరేకతను నింపుకున్న పవన్ కళ్యాణ్ మొదట తెలంగాణ వాదులకు క్షమాపణ చెప్పాలి. తెలంగాణ ద్వేషి. ఇక్కడ విద్వేష రాజకీయాలు చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. తెలంగాణలో బీజేపీ పప్పులు ఉడకక ఏజెంట్ గా దొడ్డి దారిన పవన్ కళ్యాణ్ ను ఇక్కడికి పంపిస్తున్నారని, హీరోగా అభిమానిస్తాం కానీ, రాజకీయ నాయకుడిగా తెలంగాణ వ్యతిరేకిగా నిలదీస్తామన్నారు. చేగువేరా టీ షర్టుతో ప్రారంభమైన పవన్ ప్రస్థానం ప్రజల చేత ఛీకొట్టుకునే స్థాయికి తెచ్చుకున్నాడని విమర్శించారు. తెలంగాణలో సభ పెట్టి ఉద్ధరించేది ఏమీ లేదు. ఏపీ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు వెళ్లి ఆదుకో అని సలహా ఇచ్చారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేస్తుంటే గుడ్లు అప్పగించి చూసావు, కృష్ణపట్నం గంగవరం పోర్టులు కట్టబెట్టిన మోడీని ప్రశ్నించని చేతగానితనం నీది, దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతుంటే మాట్లాడలేదు, జనగణనలో కుల గణన చేపట్టకపోతే నోరు మెదపలేదు. దేశంలో నిరుద్యోగం పెరుగుతుంది. నిరుద్యోగులంతా ఇబ్బంది పడుతున్నారు. మీ ఫ్యాన్స్ చాలామంది నిరుద్యోగులే ఉన్నారు. చేతనైతే వారికి ఉద్యోగాలు ఇప్పించు. అంతేగాని జేజేలు కొట్టించుకొని పస్తులు ఉంచడం సిగ్గు చేటని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.

# బ్లాక్ స్పాట్‌గా కనకాపూర్ ఎక్స్ రోడ్



వాస్తవం : లక్ష్మణ చందా

సోమవారం రోజున లక్ష్మణ చందా మండలం కనకాపూర్ ఎక్స్ రోడ్డును నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి సర్ , NHAI, R&B పంచాయత్ రాజ్ అధికారులు మరియు లక్ష్మణచందాంఎసై.కలిసి సందర్శించడం జరిగింది కనకపూర్ గ్రామములో X రోడ్డు వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి అని , కనకపూర్ X రోడ్డు ను బ్లాక్ స్పాట్ గా గుర్తించడం జరిగినది మరియు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అవసరమైన చర్యల గురుంచి పరిశీలించడం జరిగింది. బ్లాక్ స్పాట్ గా గుర్తించిన ప్రాంతాల్లో వాహనదారులు వేగాన్ని తగ్గించి అత్యంత జాగ్రత్త గా ప్రయాణించవలసిందిగా చెప్పడమైనది మరియు మూల మలుపుల వద్ద అజాగ్రత్త ఉండడం వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయి కావున పాదాచార్యులు వాహనదారులు రోడ్డు భద్రత సూచనలు పాటించవలసిందిగా వివరించడం జరిగినది.

# ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సమావేశం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట , మండల కేంద్రంలో ఎల్లారెడ్డిపేట గ్రామంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రోగ్రాం హైరిస్క్ గ్రామాలలో X-RAY కార్యక్రమం జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ గారు మరియు జిల్లా వైద్యాధికారిని డా. రజిత గారి ఆదేశానుసారం, డా. సారియా అంజుమ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈరోజు తేది 01-06-2026, 102 మంది హైరిస్క్ వాళ్లకి X-ray తీయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎనగందుల నర్సింహులు గారు టీబి సూపర్వైజర్స్ మహిపాల్, గంగాధర్ (STS). x-ray టెక్నీషియన్ బాలు,టీబి నోడల్ పద్మ మరియు మీనా ప్రసన్న , హెచ్వీ భూలక్ష్మి, అమృతవల్లి, శారద, లత, ఆశా వర్కర్స్ పాల్గొనడం జరిగింది.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

## 33 ఫిర్యాదులు స్వీకరణ

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవె న్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 33 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖ పై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



# అంబేద్కర్ యువజన సంఘం మహాదిగా అధ్యక్షులుగా దొబ్బల సంజీవ్

వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం మహాదిగా అధ్యక్షుడిగా దొబ్బల సంజీవ్ ఎన్నిక య్యారు.భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన ఆచరణలో మహనీయుల ఆశయాల సాధనలో ముందుకెళ్ళుతూ గ్రామ పాలక వర్గం సభ్యునిగా ఉత్తమ సేవలు అందించిన వ్యక్తి చిన్ననాటి నుండే మానవత్వ దృక్పథంతో సేవ కార్యక్రమంలో ముందుంటున్న యువ బహుజన నాయకుడు అయిన దొబ్బల సంజీవ్ ను మహదిగా సంఘం అధ్యక్షులుగా ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా దొబ్బల సంజీవ్ మాట్లాడుతూ... నా పైన నమ్మకం తో అద్యక్షులు గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృధి కి మహాదిగా యువతకు ప్రాధాన్యత ఇస్తూ వారి అభివృధి కోసం పాటు పడుతనాని అన్నారు.మహనీయుల ఆశయాలకు సాధన కోసం తన కర్తవ్యాన్ని నిర్వహిస్తన్ననీ అన్నారు. వార్డు సభ్యులు ఊరు అభివృద్ధి కి కృషి చేశాననీ,




అలాగే తన పైన నమ్మకం ఉంచిన మహదిగా జాతి కోసం అదే విధంగా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో దొబ్బల దాస్,రాజయ్య లక్ష్మయ్య, అమోస్, మహేశ్, లింగయ్య, రాము, దేవయ్య దండు స్వామి, శ్రీను దాస్, ప్రభాకర్, బొడ్డు ఆనందం,స్వామి , రాజు, ఒధ్యరపు శంకరయ్య, రాజయ్య , గంగయ్య, యువకులు ప్రశాంతత ధర్మేందర్, ప్రణయ్, ప్రవీణ్, కార్తీక్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ కార్యవర్గం ఎన్నిక



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ అభివృద్ధి కమిటీ ఎంపిక చేశారు.శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ఎన్నిక సమావేశంలో అధ్యక్షులుగా మర్రి (షిరిడి) మల్లేశం, ఉపాధ్యక్షులుగా పిట్టల బాబు, కోశాధికారగా వులిసె గిరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా అర్నేని సతీష్ రావు, సలహాదారులుగా పులి సత్యం గౌడ్, మర్రి కృష్ణ, పొంచెట్టి తిరుమల్, రాజూరి బ్రహ్మచారి, దారం రామచంద్రం, పత్తిపాక వెంకటేష్ లను ఎంపిక చేశారు. నూతన కమిటీని శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చందుర్తి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు గొట్టె ప్రభాకర్ మాట్లాడుతూ...చందుర్తి షిరిడి సాయిబాబా ఆలయ అభివృద్ధి కమిటీ ఎన్నిక చేయడం అభినందనీయమని, గతంలో నుండి ఆలయ అభివృద్ధితోపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, నూతన కమిటీతో నూతనోత్సహం పెరుగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసమావేశంలో శ్రీషిరిడి సాయిబాబా భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి శ్రీధర్ బాబు

వాస్తవం : కాటారం

నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం కాటారం మండల కేంద్రంలోని బీఎల్ఎన్ గార్డెన్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కాటారం, మల్హార్, మహాదేవ్పూర్, మహాముత్తారం మండలాలకు చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, దళారులను నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు 45 రోజుల్లోగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందలేదని, ప్రస్తుతం ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఆరు గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తోందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు తగిన ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. గత ఏడాదిలో మహిళలకు రూ.20 వేల కోట్లకు పైగా వడ్డీలేని రుణాలు అందించామని, మహిళలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడా



నికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భవిష్యత్తులో మహిళలను బస్సులకు యజమానులుగా చేసే దిశగా ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారని చెప్పారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అత్యాధునిక 360 డిగ్రీల ఏఐ సాంకేతికత ఆధారంగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన నిధులు మూడు విడతలుగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించి ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. మొదటి విడతలో పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహనిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, ఆర్డీవో రవీందర్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల సమ్మయ్య, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీ సంపాదించిన గ్రామపంచాయతీ హెల్పర్ సతీష్ కూతురు



## ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రానికి చెందిన విద్యార్థిని సన్మానించిన మాజీ ప్రజా ప్రతినిధులు

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీలో విద్యుత్ హెల్పర్ గా పనిచేస్తున్న ఎల్లారెడ్డిపేటకు చెందిన మస్కూరి సతీష్-అలేఖ్య దంపతుల చిన్న కూతురు మస్కూరి రిషిక ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025-2026 వ విద్యా సంవత్సరానికి పదవ తరగతి చదివి 560/600 మార్కులు సాధించి ఇటీవల వెలువడిన బాసర ఐఐఐటి లో సీటు సంపాదించింది దీంతో తల్లిదండ్రుల కృషి రిషిక పట్టుదలను చూసి మెచ్చుకున్న ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటిసి ఒగ్గు బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో రిషిక తల్లిదండ్రులను రిషికకు శాలువ కప్పి స్వీట్ తినిపించి అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఏర్పుల శ్రీనివాస్ పందిళ్ళ శ్రీనివాస్, వార్డు మెంబర్ గంట బాలకృష్ణ గౌడ్ లు ఉన్నారు. విద్యార్థికి సీటు సాధించేలా కృషిచేసిన అధ్యాపక బృందానికి మాజీ ఎంపిటిసి సభ్యులు ఒగ్గు బాలరాజు యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దన్వాడలో ఇందిరమ్మ ఇళ్లు, నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

వాస్తవం : కాటారం

ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం కాటారం మండలం దన్వాడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను, గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి, ఈ భవనం ద్వారా గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత



ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల సమగ్రాభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

## ఏర్పాట్లను పరిశీలించిన ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి

వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది.వేసవి సెలవులు ముగింపు దశకు చేరు కోవడంతో విద్యార్థులు తిరిగి పాఠశాలలు, హాస్టళ్లకు వెళ్లే ము ందు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకోవ డానికి పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ఉదయం నుంచే భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే రుద్రాభిషేకం, అన్నపూజ , నిత్య చండీహోమం, నిత్య కల్యాణం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, లింగార్చన, ఆకుల పూజ తదితర విశేష పూ జల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.ఆలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించి, ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం, కోడె మొక్కుల క్యూలైన్ల వద్ద ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, క్యూలైన్లు, ఇతర సౌకర్యాలపై అధికా



రులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎల్ రమాదేవి మాట్లా డుతూ.... కోడెలకు దారాలతో అల్లిన దండలు వేయరాదని, కొబ్బరికాయలను ఎక్కడపడితే అక్కడ కొట్టకుండా ఆలయం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్థలంలోనే కొట్టాలని భక్తులకు సూచించారు. దీంతో ఇతర భక్తులకు ఇబ్బందులు కలగకుం డా పరిశుభ్రత కూడా కాపాడబడుతుందని తెలిపారు.అలాగే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో చేపట్టిన ప్రత్యే క ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు సౌకర్యవంతమైన దర్శ నం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధి కారులకు సూచించారు.భక్తుల రద్దీ మధ్య ఆలయ అధికారు లు, సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు చేయడంతో భక్తులు స్వామివారిని ప్రశాంతంగా దర్శించుకుని తమ మొక్కులు చె ల్లించుకున్నారు.

# మే నెల బొగ్గు ఉత్పత్తి,రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి-3,ఏపీఏ జి.ఎంలు







వాస్తవం : రామగిరి

మే నెల బొగ్గు ఉత్పత్తి,రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ సోమవా రం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ మే నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను,3.68 లక్షల టన్నులు అనగా 115 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు,కంపనీ షావల్స్,ఆఫ్ లోడింగ్ కు నిర్దేశించిన 33.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను,33.78 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 101 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని,అదేవిధంగా 5.76 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ మే నెలలో ఓ.సి.పి-1 గని కి ని ర్దేశించిన 0.45 లక్షల టన్నుల లక్ష్యానికి గాను,1.26 లక్షల టన్నులు అనగా 280 శాతం,ఓ.సి.పి-2 గని కి నిర్దేశించిన 2.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.42 లక్షల టన్నులు అనగా 88 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్ప త్తి,రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు.అనంతరం మే నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు మే నెలలో నిర్దేశించిన 0.16 లక్షల టన్నుల ల క్ష్యానికి గాను 0.17 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచే స్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని వారు అన్నారు.

# రామగిరి మండలంలో ఇందిరమ్మ గృహప్రవేశాల సంబరాలు

## ఇందిరమ్మ గృహాలను ప్రారంభించిన సర్పంచ్లు

వాస్తవం : రామగిరి

రామగిరి మండలంలో ఇందిరమ్మ గృహప్రవేశాలు ఘనంగా జరిగాయి. రత్నాపూర్ గ్రామంలో సోమవారం 10 ఇందిరమ్మ గృహాలను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ప్రారంభించారు. ప్రభుత్వము నిర్మించిన ఈ గృహాలను అన్ని గ్రామాలలో ప్రా రంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించిన విషయం విధితమే.ఈ క్రమంలో గ్రామాన్ని పైలె ట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం నిర్ణయించిందని,దీనిలో భాగంగా ప్ర స్తుతము 97 గృహాలు వివిధ దశలో నిర్మాణం పూర్తయ్యాయ ని సర్పంచ్ పల్లె ప్రతిమ.పీవీ రావు తెలిపారు.ప్రభుత్వము నిర్దేశించిన విధంగా 10 గృహాలలోకి ఆమె స్వయంగా వెళ్లి రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి గృహాల ను ప్రారంభించా రు.కల్వచర్ల గ్రామానికి చెందిన సౌమిత్రి లావణ్య,బొల్లపల్లి లావణ్య-భాస్కర్,మెడగొని వర్షిత-వెంకటేష్ కుటుంబాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి అధికా రికంగా ప్రారంభించడం జరిగింది.రామగిరి మండలంలోని బుధవారం పేట గ్రామం నందు ప్రభుత్వం నూతనంగా మం





జూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు ఎంపిడిఓ,సర్పంచ్ చే రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేయడం జరిగింది.ప్రభుత్వ పథకాల ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్,హౌసింగ్ ఏ ఈ ఎన్ రేఖ,వార్డు సభ్యులు కెక్కర్ల.ఉషా అశోక్,జక్కుల పద్మా చందన్,కలవేన రవి,ఇందిరమ్మ కమిటీ మెంబర్లు భద్రపు శకు ంతల,లలిత కల్వచర్ల గ్రామ కార్యదర్శి చిలికాని శ్రీధర్,కారో బార్ దొడ్డి పార్టీ కనకయ్య,వార్డు సభ్యులు రోడ్డు విజయ్ తది తరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి ఉంటే నిరూపించుకోవాలి

## బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్

వాస్తవం : హుస్నాబాద్

ప్రజల ఆరోగ్యం విషయంలో మున్సిపల్ అధికారులు గానీ పాలకవర్గం గానీ నిర్లక్ష్యం చేయడం తగదని, చిత్తశుద్ధి ఉంటే వెంటనే నిరూపించుకోవాలని బీఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి రవీందర్ గౌడ్ అన్నారు. హుస్నాబాద్ పట్టణానికి స్లాటర్ హౌ స్ నిర్మించాలని కోరుతూ ఈ సందర్భంగా మాట్లాడారు. హు స్నాబాద్ పట్టణం గతంలో గ్రామ పంచాయతీ గా ఉన్నప్పుడు గొర్లు, మేకలు, కోళ్లు తదితర మాంసం విక్రయాలపై పశు వుల డాక్టర్లు నాణ్యత నిర్ధారణ చేసిన తర్వాత, వాటిపై ముద్ర లు వేసేవారు. నిబంధనల ప్రకారం మటన్,చికెన్ అమ్మే దు కాణదారులు ముద్రలు వేసిన వాటిని మాత్రమే అమ్మవలసి ఉంటుంది. ఈ పరీక్షలకు గతంలో గ్రామపంచాయతీ కి కొం



త ఫీజు రూపంలో ఆదాయం వచ్చేది. ప్రస్తుతం హుస్నాబాద్ మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతున్నది. పరిశుభ్ర మైన నగరంగా అవార్డులు కూడా వచ్చాయి.కానీ గత ప్రభు త్వం హయాంలో ఉన్న మున్సిపల్ పాలకవర్గం మాజీ ఎమ్మె ల్యే సతీష్ బాబు గానీ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లకు పైగా గడిచినప్పటికీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కనీస ఆలోచన కూడా చేయడం లేదు. ప్రజల ఆరోగ్యం వి షయంలో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం తీవ్ర నిర్ల క్ష్యం చేయడం తగదన్నారు. హుస్నాబాద్ లో ప్రజలు తినే మాంసం చికెన్ నాణ్యతగా ఉన్నదా? లేదా? తెలుసుకొనే పరి స్థితి లేదు. ప్రజలు దుకాణదారులు నిర్ణయించిన ధరకు రూ పాయలు చెల్లిస్తున్నారు. అదే విధంగా బార్లలో, హోటల్లో ఆరోగ్యకరమైన మాంసము, చికెన్ విధిగా అందించాలి. ము న్సిపాలిటీ కూడా గొర్లను, మేకలను, కోళ్లను వధించిన వాటికి రసీదు రూపంలో మున్సిపాలిటీ కి కూడా ఆదాయం సమకూ రుతుంది. రాజకీయ ప్రయోజనాల కొరకు గత పార్టీలు ఇప్పు డు ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టడం మంచి పద్ధతి కాదని,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ప్రజ ల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే నిధులు కేటాయిం చి స్లాటర్ హౌస్ నిర్మించాలని బీఎస్పీ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. స్లాటర్ హౌస్ నిర్మించకపోతే పెద్ద ఎత్తున ప్రజలతో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేగల వెంకటేష్, దుంద్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేత

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌కు కృతజ్ఞతలు తెలియజేసిన దివ్యాంగులు

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

ఐదుగురు దివ్యాంగుల ఇబ్బందులపై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సత్వరం స్పందించి.. వారి సమస్యకు పరిష్కారం చూపారు.జిల్లాలోని కోనరావుపేట మండలం వట్టిమల్లకు చెందిన లింగంపల్లి లక్ష్మి, వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ కు చెందిన నాగుల అశోక్, కోనరావుపేట మండలం సుద్దాల కు చెందిన కుడుకల దేవయ్య, కోనరావుపేట మండలం నిమ్మపల్లి కి చెందిన ఇద్దగిరి లక్ష్మణ్, తంగళ్లపల్లి మండలం నర్సిములపల్లికి చెందిన సోమిరెడ్డి రాజు దివ్యాంగులు సోమవారం ఐడీఓసీకి రాగా, వారితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వారు ఎక్కడి నుంచి వచ్చారు? ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు. వారి ఇబ్బందిని తెలుసుకొని తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారికి బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేయాలని జిల్లా సంక్షేమ



అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు.వారికి వెంటనే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు, హెల్మెట్ జిల్లా కలెక్టర్ అందజేశారు. తమ సమస్య, ఇబ్బందులను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# హెల్త్ కార్డుల కొరకు వినతి



వాస్తవం : రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇప్పించాలని కోరుతూ నాన్ టీచింగ్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. సోమవారం సెక్రెటేరియట్ ఫైనాన్స్ విభాగంలోని సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, టీఎన్జీవో యూనియన్ ప్రెసిడెంట్ మారం జగదీష్, జనరల్ సెక్రెటరీ ముజీబ్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. నాన్ టీచింగ్ అసోసియేషన్ సభ్యులు ఉద్యోగుల సమస్యలను హెల్త్ కార్డుల విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన టీఎన్జీవో యూనియన్ ప్రెసిడెంట్ హెల్త్ కార్డులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, జనరల్ సెక్రెటరీ జయరాం, నజీర్, ప్రవీణ్, సులోచన, రాజు, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ వేడుకల్లో మినిట్ టు మినిట్ కార్యక్రమం అమలు

## కలెక్టర్ రాహుల్ శర్మ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విప్ శ్రీనివాస్ రెడ్డి

వాస్తవం : భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో మినిట్ టు మినిట్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఘనంగా వేడుకలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ముఖ్య అతిథి 2వ తేదీ ఉదయం 7:25 గంటలకు కేటీపీపీ చెల్పూర్‌లోని గోదావరి విశ్రాంతి భవనం నుండి బయలుదేరి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు పుష్పాంజలి ఘటిస్తారని తెలిపారు.అనంతరం ఐడీఓసీ కార్యాలయానికి చేరుకుని ఐడీఓసీ వద్ద గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ హానర్) స్వీకరణ అనంతరం, ముఖ్య అతిథి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం మరియు తె



లంగాణ గీతం ఆలాపనలో పాల్గొంటారని తెలిపారు.తదుపరి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించి రాష్ట్ర సాధనలో అమరుల కుటుంబ సభ్యులను సత్కరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు అనంతరం హైటీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది ఉదయం 7.30 గంటల వరకు ఐడిఓసి కార్యాలయానికి చేరుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

# హుస్నాబాద్ మున్సిపాలిటీకి ఉత్తమ పర్యావరణ పురస్కారం




వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ మున్సిపాలిటీకి 2026 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఉత్తమ పర్యావరణ పనితీరు పురస్కారం ప్రకటించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పాలకవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కేవలం హుస్నాబాద్, సూర్యాపేట మున్సిపాలిటీలు మాత్రమే ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని, ఇందులో హుస్నాబాద్ ఎంపిక కావడం ఈ ప్రాంత,పట్టణ ప్రజలకు గర్వకారణం అని తెలిపారు. వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్య పరిరక్షణ, హరిత అభివృద్ధి, పర్యావరణ సంరక్షణ కార్యక్రమాల అమలులో హుస్నాబాద్ మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా చేసిన కృషికి ఈ అవార్డు నిదర్శనం గా నిలిచిందన్నారు. కాగా ఈ పురస్కార ప్రధానోత్సవం 2026 జూన్ 5న తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి హైదరాబాదులోని సనత్ నగర్ లో ఈ అవార్డు అందుకోనున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన కార్యక్రమాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడం ఆనందదాయకం అని తెలియజేస్తూ మంత్రి ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు మరియు పారిశుద్ధ్య కార్మికులు హుస్నాబాద్ పట్టణ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా హుస్నాబాద్ ను పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ఆదర్శ మున్సిపాలిటీగా నిలిపేందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# గంజాయిని పట్టించిన ప్రైవేట్ బస్ ట్రావెల్స్ కండక్టర్

## సన్మానించిన కుకట్ పల్లి డిజిపి రితిరాజ్

వాస్తవం : శేర్లింగంపల్లి

30-05-2026 నాడు రాత్రి అందాజ 8:00 గంటల సమయమున ఆరుగురు వ్యక్తులు హైదరాబాద్ లోని మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద నుండి ఔరంగాబాద్ కు వెళ్ళుట గురించి షిర్డీకి వెళ్ళుచున్న బస్ లో లగేజ్ బ్యాగ్ పెట్టుచుండగా అట్టి బస్ కండక్టర్ కు అనుమానం వచ్చి అట్టి బ్యాగ్ లో ఉన్న వస్తువుల గురించి విచారించగా అట్టి వ్యక్తులు సరైన సమాధానం చెప్పకుండా అక్కడి నుండి పారిపోయినారు. అట్టి లగేజి బ్యాగ్ ను కండక్టర్ మియాపూర్ పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి ఇట్టి విషయం తెలియపరచగా పోలీస్ వారు పంచుల సమక్షములో పంచనామా నిర్వహించి స్వాధీన చేసుకొని తూకం వేయగా అట్టి గంజాయి సుమారు 18 కిలోలు గా ఉన్నది. ఇట్టి దాని విలువ మార్కెట్ లో సుమారు 20 లక్షల వర




కు ఉంటుంది. ఇట్టి విషయములో మియాపూర్ పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇట్టి గంజాయిని రవాణ చేస్తున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకొనుట గురించి ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసినారు. గంజాయిని పట్టించిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్ కండక్టర్ ను కుకట్ పల్లి డి జి పి శ్రీమతి రితిరాజ్ శాలువా కప్పి సన్మానించి నగదు ప్రోత్సాహం అందించినారు.

# శంకరపట్నం ఎంపీడీఓగా పనాస అనిత

వాస్తవం : శంకరపట్నం

శంకరపట్నం ఎంపీడీఓ గా పనాస అనిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీ ఓ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఎంపీడీఓకు శుభాకాంక్షలు తెలిపారు.



వాస్తవం



# పరిశుభ్రమైన గ్రామంగా ఉంచుకుందాం

## స్వచ్ఛ గావ్ సురక్షిత జలవాయు ప్రచార కార్యక్రమం

## సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో స్వచ్ఛ గావ్ - సురక్షిత జలవాయు (ఎస్.జీ. ఎస్.జే) ప్రచార కార్యక్రమం-2026 అవగాహన సదస్సు జరిగింది.ఇందులో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు - 2016 (ఎస్.డబ్ల్యు.ఎం 2016) ల అంశంపై సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఘన వ్యర్థాల సరైన నిర్వహణ, పరిశుభ్రత పరిరక్షణ,పర్యావరణ సంరక్షణ ,ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించిన అంశాలపై వివరించారు.గ్రామపంచాయతీ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పరిశుభ్రమైన గ్రామం -- ఆరోగ్య కరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తిద్దామన్నారు.శానిటరీ చెత్త,తడి చెత్త,పొడి చెత్త,ప్రత్యేక చెత్త పై అవగాహన కల్పించారు. అలాగే వైద్య ఆరోగ్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు రాబోయే వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,సీజనల్ వ్యాధుల నివారణ పై ఆమె



చర్చించారు.రాబోయే వర్షాకాలంలో బావులలో మురికి కాల్వల లో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని,రోడ్లపై మురికి నీరు లేకుండా చూసుకోవాలని సర్పంచ్ కోరారు.దోమల నివారణకు కూడా చర్యలు చేపట్టాలని దీనికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్,వార్డు సభ్యులు కెక్కర్ల,ఉషా అశోక్, జక్కుల పద్మాచందన్,కలవేన రవి, ఎం.ఎల్.హెచ్.పి కర్రావుల నవ్య, ఏ.ఎన్.ఎం మన్నాల రాణి,ఆశా వర్కర్ లు అంగూరు విజయలక్ష్మి,మేడ స్వరూప,గద్దం సునీత,పంజా శాంత,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజావాణి



## డిసి మల్లయ్య

వాస్తవం : రాజేంద్రనగర్

సమస్యల పరిష్కారానికి ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని జిహెచ్ఎంసి అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య తెలిపారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సర్కిల్ పరిధిలో రహదారులకు సంబంధించిన సమస్యపై స్థానికులు ఇచ్చిన ఒక ఫిర్యాదును స్వీకరించామన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి త్వరత గతిన సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

# మానవత్వం చాటిన ఓబి కార్మికులు

## అనారోగ్యంతో బాధపడుతున్న తోటి

## కార్మికుడికి ఆర్థిక సాయం

వాస్తవం : రామగిరి

రామగిరి మండలం సింగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ ఓసిపి త్రీ,వి నైన్ కంపెనీలో వోల్వో ఆపరేటర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబాన్ని పోషించుకోలేక ప్రవేట్ ఆసుపత్రిలో వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసున్న వి నైన్ కంపెనీలో పని చేస్తున్న రిలే ఎ కార్మికులు సేవే మార్గం... సహకారమే బలం అనే నినాదాన్ని నిజం చేస్తూ తోటి కార్మికులు మానవత్వం చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడున్న తోటి కార్మికుడికి పదిహేను వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు.విషయం తెలుసుకున్న తోటి కార్మికులు వెంటనే స్పందించారు.అందరూ కలిసి తలా కొంత చొప్పున విరాళాలు సేకరించి మొత్తం రూ.పదిహేను వేల నగదును



సమకూర్చారు.సోమవారం తోటి కార్మికులు ప్రసాద్ ఇంటికి వెళ్లి ప్రసాద్ కి ఆ మొత్తాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ మేమంతా ఒక కుటుంబం కష్టంలో ఉన్న తోటి వారిని ఆదుకోవడం మా బాధ్యత ప్రసాద్ త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. తోటి కార్మికుల సహాయానికి ప్రసాద్ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.కష్టకాలంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# బొడ్డు శంకర్‌ను సన్మానించిన వికలాంగుల సంఘం నాయకులు



వాస్తవం : మాడుగుల

సోమవారం ఆమనగల్ వెంకట నర్సింహా గార్డెన్ లో వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో యునైటెడ్ అమెరికన్ యూనివార్సిటీ వారి నుండి డాక్టర్ ఆఫ్ పబ్లిక్ సర్వీస్ లో గౌరవ డాక్టరేట్ పురస్కారం పొందిన జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు బొడ్డు శంకర్ ను శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొడ్డు శంకర్ చేస్తున్న సేవలను గుర్తించి డాక్టరేట్ ఇచ్చి గౌరవించడం వికలాంగుల సమాజానికే గర్వకారణం అని అన్నారు.ఇదే స్ఫూర్తితో వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి కొరకు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆవుల వెంకటేష్, కొత్త మల్లిఖార్జున్, సుక్క వెంకటయ్య, సత్యనారాయణ గౌడ్, కృష్ణ, చెన్నకేశవులు, కొండల్ గౌడ్,ఆనంద్,రజియా,అలివేలు,అమృత,కళమ్మ ఆల్వాల్,గణేష్, వెంకటయ్య నాలుగు మండలాల వికలాంగులు పాల్గొన్నారు.

# ప్రతీ నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు

## ఎమ్మెల్యే మందుల సామేలు

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

వాస్తవం : అడ్డగూడూరు

అర్హులైన ప్రతీ నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో లబ్ధిదారుడు బాల్నే రమేష్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ...అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. గత పాలకులు పేదలకు డబల్ బెడ్ రూంలు ఇస్తామని హామీలు ఇచ్చి ఇండ్లు మంజూరు చేయ కుండా పబ్బంగడిపారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ ఒక్క రోజే లక్ష ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు.ఐకేపీ, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లారీలు రావడంలేదని రైతులు ఎమ్మెల్యేకు గుర్తు చేయగా సివిల్ సప్లై అధికారికి చరవాణిలో మా



ట్లాడి తొందరగా ధాన్యం కొనుగోల్లను పూర్తి చేయాలని ఆదేశించారు. లక్ష్మీదేవికాల్వ గ్రామంలో మర్లపాయ రోడ్డు పనులకు లక్ష రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో డ్రైనేజీ సిసి రోడ్లు పూర్తి చేయుటకు నిదుర మంజూరు చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ మేకల మేరీ ఆనంద్, తహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, హౌసింగ్ ఏఈ గోపిసింగ్, ఉపసర్పంచ్ నరేష్, పలు గ్రామాల సర్పంచులు రమాదేవి, సోమనారాయణ, ఎగ్జిక్యూటివ్ నెంబర్ మందుల సోమన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్ రావు, కంబాల వీరయ్య,గంగరాజు, కూటికంటి రమేష్,జాల నాగరాజు, పూర్ణచందర్, మండల మహిళా అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ,వార్డు సభ్యులువివో ఏ జ్యోతి, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అందోల్‌లో మంత్రి సుడిగాలి పర్యటన



వాస్తవం : ఆందోల్

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సోమవారం నాడు అందోల్‌లో సుడిగాలి పర్యటన చేశారు. ఇందులో ఆయన అందోల్‌లోని నర్సింగ్ కాలేజ్ నర్సింగ్ హాస్టల్, అందోల్ చెరువు కట్ట సుందరి కరణ పనుల పరిశీలన, అనంతరం జోగిపేటలోని బాలుర బీసీ హాస్టల్, అనంతరం మాంజీరాల్లో నడుస్తున్న అజ మర్రి బ్రిడ్జి పనులు పరిశీలించారు, అనంతరం అందోల్ మండల పరిధిలోని మనసాన్పల్లి గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఆయన వెంట సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ పాండు, అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి చిట్టిబాబు, కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# 45 రోజుల సేవలు చేసిన బలుసు వినయ్ దంపతులకు సన్మానం



వాస్తవం : జూబ్లీహిల్స్

వారు ఉదయాన్నే లేచి చీపిరి కట్ట పట్టుకుని ,మన ఇంటి ముందు, మన కాలనీలో, నగరంలో ఎక్కడ చూసినా వారి సేవలు ఘనంగా ఉంటాయి. వారెవరో కాదు పారిశుధ్య కార్మికులు. జీతం ఎంత ఉన్నా ,ఇష్టంగా ప్రతిరోజు ప్రతి కూడలిలో చెత్త ఊడుస్తూ, మనకి (ప్రజలకి) అంటూ రోగాలు అంటకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులు కి ఎవరు ఎంత చేసినా (సహాయపరంగా , వస్తు రూపేనా,, ఇతర సేవలు వలన గాని )తక్కువే. అటువంటి పారిశుద్ధ్య కార్మికుల కోసం తన వంతు సహాయంగా ఏదైనా చేద్దామని తలచి వారికి ప్రతిరోజు అల్పాహారాన్ని అందించాలని ఆలోచనతో ముందుకు వచ్చారు నార్త్ ఎల్లారెడ్డి గూడ (శ్రీనగర్ కాలనీ డివిజన్) అసోసియేషన్ సభ్యులు బలుసు వినయ్ దంపతులు. మొదలు పెట్టిన రోజు నుండి 45 రోజుల పాటు పారిశుద్ధ్య కార్మికులకు అల్పాహార సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.సమాజ సేవలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బలుసు వినయ్ ఆధ్వర్యంలో గత 45 రోజులుగా నిర్వహించిన అల్పాహార పంపిణీ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్మికులకు అల్పాహారం అందించారు.బలుసు దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాన్ని స్వయంగా చూసి, స్పందించిన అనేక మంది దాతలు తమ వంతు సహాయంగా ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలను అందించడంతో కార్యక్రమం ఎటువంటి అడ్డంకులు లేకుండా నిరంతరాయంగా(45 రోజుల పాటు)కొనసాగింది. సమాజ పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అండగా నిలిచిన దాతలకు ఈ మహత్తర కార్యక్రమం ముగింపు సందర్భంగా బలుసు వినయ్ , వారి సతీమణిని బస్తీ కమిటీ(శ్రీనగర్ కాలనీ డివిజన్) సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని , భవిష్యత్తులో కూడా ప్రజా సేవా కార్యక్రమాలను కొనసాగించాలని పలువురు ఆకాంక్షించారు.

# బొప్పాస్ పల్లిలో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం



వాస్తవం : ఉమ్మడి జిల్లాల బ్యూరో

నసుర్లబాద్ మండలంలోని బొప్పాస్పల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. అర్హులైన పేదల కలను సాహకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో భాగంగా గ్రామంలో సోమవారం 11 ఇండ్లను ప్రారంభించినట్లు స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కలలు నిజం చేయడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణాలకు వేగవంతం చేసి ప్రతి అర్హత గల కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా సొంత ఇంటి కల నిజం చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కేతావత్ లక్ష్మీబాయి బలరాం సింగ్, కార్యదర్శి సుధాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

## ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలంరామగుండంనియోజకవర్గంలోని బసంత్ నగర్, పాలకుర్తి, కొత్తపల్లి, రామారావుపల్లి, గోలివాడ గ్రామాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో సోమవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు గౌరవప్రదమైన జీవనం గడపడానికి ఇలాంటి సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో అనేక కుటుంబాలు శాశ్వత నివాస సౌకర్యాన్ని పొందుతున్నాయని, భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సామూహిక ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశాలు





వాస్తవం : చందుర్తి

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్లు' పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. సొంతిల్లు లేని పేదలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించే ఈ పథకం కింద నిర్మించిన ఇళ్లలోకి లబ్ధిదారులు అడుగు పెడుతున్నారు. ఇందులో భాగంగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశాలు సామూహికంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాందాల శారద- అబ్రహం ఉప సర్పంచ్ అనపర్తి నరేష్ కుమార్ ,వార్డు సభ్యులు పిట్ల మనోహర్, గుంటపల్లి నారాయణ, లింగాల శ్రీనివాస్, పాటి రేణుక- రవి కార్యదర్శి అవారి నరేందర్, ఏఎంసీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లింగాల రవి, మల్లారపు రాజయ్య ,పత్తిపాక లత- శంకర్, లక్కె పూజిత- బాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణహితపై చర్చిద్దాం.. లేదంటే ఉప్పెనే

**ఆసిఫాబాద్, కెరమెరి, జూన్ 1 :** ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించతలపెట్టిన బ్యారేజీపై చర్చించుకుందామంటూ లేఖ రాస్తే మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ స్పందించడం లేదని, ఆయన సమయం ఇవ్వకపోతే సమస్య మరింత తీవ్రమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లా రైతాంగం ఉప్పెనగా మారుతుందని, అది మహారాష్ట్రకే సమస్యగా తయారవుతుందని హెచ్చరించారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దూతగా వ్యవహరించాలని, మహారాష్ట్ర సీఎం వద్దకు తనను తీసుకెళ్లాలని లేకపోతే కిషన్‌రెడ్డిని తెలంగాణలో ప్రజలు తిరగనివ్వరని చెప్పారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని కొత్తగూడ కొఠారిలో సోమవారం రెండోవిడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డు వద్ద జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. రాష్ట్రంలో కొత్తగా మరో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో ప్రకటించిన 4.50లక్షల ఇళ్లలో 1.20 లక్షల ఇళ్ల గృహ ప్రవేశాలు జరిగాయని, సెప్టెంబరు 17నాటికి మరో లక్ష ఇళ్లు సిద్ధం చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో అభివృద్ధి లేమిపై సీఎం తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. 'ఆదిలాబాద్ జిల్లా అనగానే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు గుర్తుకొస్తది. తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించే ఈ ప్రాజెక్టును గత పాలకులు పడావు పెట్టారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం వద్దకు ప్రాజెక్టును తీసుకెళ్లి, రూ.లక్ష కోట్లను ఖర్చు పెట్టారు. కాళేశ్వరం కూళేశ్వరం కావడం, లక్ష కోట్లు గంగలో కలిసిపోవడం జరిగింది.ఆదిలాబాద్‌లో ఎకరానికి కూడా నీళ్లు రాలేదు. ఇంతకుముందే కుమ్రం భీం ప్రాజెక్టును చూశా. 10 టీఎంసీల ప్రాజెక్టుకు రిపేర్లు చేయకపోవడం వల్ల కేవలం 4 టీఎంసీల నీటిని మాత్రమే నిలుపుకొనే పరిస్థితి ఉంది. జిల్లా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ప్రాజెక్టులు పడావు పడ్డాయి. అందుకే ఆదిలాబాద్ జిల్లాను అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్నాం. ఆనాడు వైఎస్సార్ మొదలుపెట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు నీళ్లివ్వాలని నిర్ణయించాం. మహారాష్ట్ర సీఎంకు లేఖ రాశాం. ఆయన ఇంతవరకు స్పందించలేదు. అంతరాష్ట్ర జల వివాదాలను ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు సామరస్యంగా పరిష్కరించుకోవాలని ప్రధానమంత్రి చెప్పారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ముఖ్యమంత్రుల స్థాయి సమావేశానికి సమయం ఇవ్వాలంటూ మహారాష్ట్ర సీఎం ఫడణవీస్‌ను ఏడాదిగా కోరుతున్నా. అయినా స్పందన లేదు. మీరు సమయం ఇవ్వకపోతే... ఆ సమస్య తీవ్రంగా మారుతుంది. ఆదిలాబాద్ జిల్లా ఉప్పెనై కదులుతుంది' అని హెచ్చరించారు. ఫడణవీస్! గుర్తుపెట్టుకోండి.. తెలంగాణను నిర్లక్ష్యం చేస్తే, అవమానిస్తే ఊరుకోదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ముందుకురావాలన్నారు.